


## భారత్ సార్వభౌమాదికారాన్ని తక్కువ చేసే యత్నం

● చైనా తీరుపై మండిపడ్డ ఎంపి అసదుద్దీన్

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## నంద్యాల జిల్లాలో దారుణ ఘటన




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 05 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 02 జనవరి 2026

### 2027 ఆగస్టు 15 నాటికి
# బుల్లెట్ రైలు
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి




### న్యూ ఇయర్ వేడుకల్లో
# అపశృతి
స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి




## రాజకీయ మనుగడ కోసం
# జలవివాదం

● వరుస ఎన్నికల్లో ఓటమితో తెరపైకి నీటి పంచాయితీ ● ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ● బిఆర్ఎస్ హయాంలో నీటి వాటాలు వదులుకున్నారు ● కెసిఆర్, హరీష్ రావుల సంతకాలు బయటపెడతా ● కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతారు ● తెలంగాణ వాటాను మనం వాడుకోలేని దుస్థితికి తెచ్చారు ● అసెంబ్లీలో ఆరోగ్యకరమైన చర్చకు రావాలి ● 'నీళ్లు-నిజాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ● మీడియాతో సిఎం రేవంత్ కీలక అంశాలు వెల్లడి



**హైదరాబాద్,జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** పాలమూరు సహా అనేక విషయాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు జలదోపిడీ అంటూ ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు.నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. మిగతా2లో...



## తిరుమల లడ్డూకు
# భలే గిరాకీ
భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు

**తిరుమల,జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ మిగతా2లో...

## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో
# మద్యం అమ్మకాలు..
## - ఆందోళన వ్యక్తం చేస్తున్న సామాజిక వేత్తలు




## రెండేళ్లు గడిచినా హామీల
# అమలుపై నిర్లక్ష్యం

● కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు ● బిఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కెటిఆర్



**హైదరాబాద్,జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కెటిఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, మిగతా2లో...

## గ్రేటర్ పరిధిలో
# జిల్లాల విభజన

● ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్ ● కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం



**హైదరాబాద్,జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో మిగతా2లో...



# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి
## - మెదక్ ఎంపి రఘునందన్ డిమాండ్

**సిద్దిపేట,జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎ÷-లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ కలలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని మిగతా2లో...

## గవర్నర్ నజీర్‌కు పలువురు
# శుభాకాంక్షలు



**విజయవాడ,జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజకీయ మనుగడ కోసం జలవివాదం

(మొదటి పేజీ తరువాయి)

తల వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్లు శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ది పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానం పలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం అని సీఎం అన్నారు. ఇదిలావుంటే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

# తెలంగాణ విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలి

**మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సిఇవో వినతి**

**హైదరాబాద్,జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి-సాట్ నెట్‌వర్క్ ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన విద్యావిధానంలో టి-సాట్ భాగస్వామ్యం' పేరుతో టి-సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి-సాట్ మొదటి స్థానంలో నిలిచి, తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి-సాట్ ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి-సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి-సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనంలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందర్భంగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.

# రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి 'ఇది నా జెండా'అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు ? 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# భారత్ సార్వభౌమాదికారాన్ని తక్కువ చేసే యత్నం

**● చైనా తీరుపై మండిపడ్డ ఎంపి అసదుద్దీన్**



**హైదరాబాద్,జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు. ఇండోపాక్ సమరాన్ని మధ్యవర్తిత్వం ద్వారా ఆపినట్లు చైనా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఆ వ్యాఖ్యలను ఖండించాలని, మూడవ దేశం జోక్యం చేసుకోలేదన్న విషయాన్ని చెప్పాలని ఓవైసీ కోరారు.



# నంద్యాల జిల్లాలో దారుణ ఘటన

**- ముగ్గురు బిడ్డలను కడతేర్చి తండ్రి ఆత్మహత్య**

**నంద్యాల,జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** కడుపున పుట్టిన పిల్లలను తల్లిదండ్రులు ఎంతో అపురూపంగా చూసుకుంటారు. అలాంటిది ఓ తండ్రి మాత్రం పిల్లల విషయంలో ఎంతో కర్కశంగా ప్రవర్తించాడు. తన రెక్కల కింద దాచుకోవాల్సిన చిన్నారులను తనే పొట్టనబెట్టుకున్నాడు. ఆపై అతడూ దారుణానికి పాల్పడ్డాడు. నంద్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. నంద్యాల జిల్లా తొడుములదిన్నెలో దారుణం జరిగింది. కన్నబిడ్డలను అతి కిరాతకంగా చంపేశాడో తండ్రి. తన ముగ్గురు పిల్లలను కడతేర్చిన తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చనిపోయిన ముగ్గురు చిన్నారులు కావ్య(7), ధ్యానేశ్వరి(4), గగన్(2)లుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అసలు ముగ్గురు చిన్నారులను తండ్రి ఎందుకు చంపేశాడు? ఇందుకు గల కారణాలు ఏంటి? కుటుంబ కలహాలు ఏమన్నా ఉన్నాయా? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# 2027 ఆగస్టు 15 నాటికి బుల్లెట్ రైలు

**న్యూఢిల్లీ,జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** 2027, ఆగస్టు 15న దేశంలో తొలి బుల్లెట్ రైలును ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం వెల్లడించారు. ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు ప్రాజెక్టు వచ్చే ఏడాది ఆగస్టు 15కు పూర్తవుతుందని, దశల వారీగా కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. తొలుత సూరత్-బిల్మోరా, తర్వాత వాపి-సూరత్,వాపి-అహ్మదాబాద్, థాణె-అహ్మదాబాద్‌ల మధ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, దీంతో ముంబై-అహ్మదాబాద్ కారిడార్ పూర్తవుతుందని ఆయన వివరించారు. 508 కి.మీ దూరం ఉన్న ఈ కారిడార్‌లో గంటకు 320 కి.మీ వేగంతో బుల్లెట్ రైలు ప్రయాణిస్తుందని, ఈ రెండు స్టేషన్ల మధ్య ప్రయాణ కాలం 2 గంటల 17 నిమిషాలని ఆయన చెప్పారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

**న్యూఢిల్లీ, జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :** నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు-జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

# తిరుమల లడ్డూకు భలే గిరాకీ

(మొదటి పేజీ తరువాయి)

27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్టలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తితిదే పేర్కొంది.

# రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు..

**హైదరాబాద్ : జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :**న్యూ ఇయర్ వేళా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు ఆల్ టైం రికార్డును బ్రేక్ చేశాయి. 2025 డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో ఏకంగా రూ.5,102 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయాని ఎక్సైజ్ అధికారులు వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో మాత్రమే సుమారు రూ.750 కోట్ల వరకు అమ్మకాలు జరగడం విశేషం. దీంతో ఇప్పటి వరకు ఉన్న రికార్డులన్నీ బ్రేక్ అయ్యాయి. ఇందుకు గల కారణాలను ఎక్సైజ్ వివరించారు.హైదరాబాద్ : న్యూ ఇయర్ వేళా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు ఆల్ టైం రికార్డును బ్రేక్ చేశాయి. 2025 డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో ఏకంగా రూ.5,102 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయాని ఎక్సైజ్ అధికారులు వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో మాత్రమే సుమారు రూ.750 కోట్ల వరకు అమ్మకాలు జరగడం విశేషం. దీంతో ఇప్పటి వరకు ఉన్న రికార్డులన్నీ బ్రేక్ అయ్యాయి. ఇందుకు గల కారణాలను ఎక్సైజ్ వివరించారు.

# గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేయనున్నట్టు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్‌ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్‌ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు.మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు - మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# నూతన పథకాల ప్రారంభోత్సవం







**వేంసూరు, జనవరి 1 ( పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో శంభునిగూడెం గ్రామంలో సర్పంచ్ అర్వపల్లి నరసింహారావు ఆధ్వర్యంలో గ్రామములో నూతన పథకాల ప్రారంభోత్సవంను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం ప్రతి నిరుపేదకు అందే విధంగా ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డు ఉచిత కరెంటు, ఉచిత బియ్యం ప్రతి పథకం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్ స్నేహ శబరీష్‌ను కలిసిన డీపీఆర్ఓ




**హనుమకొండ టౌన్, జనవరి01(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్త సంవత్సరం (న్యూ ఇయర్) సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆయుబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్‌లో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు సమాచార శాఖ తరపున చేపడుతున్న చర్యలను డీపీఆర్ఓ ఆయుబ్ వివరించారు. జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది ఆశ, కార్యాలయ సిబ్బంది ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# లాసాని నర్సింగరావుకు విశిష్ట సేవారత్న అవార్డు




**హనుమకొండ, జనవరి01(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (NPRD INDIA) ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ముగింపు సమావేశ వేడుకలు జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య చేతుల మీదుగా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు కు విశిష్ట సేవా రత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు దివ్యాంగులను వివాహం చేసుకుంటే కళ్యాణలక్ష్మి తో పాటు లక్ష రూపాయల ప్రోత్సాహబహుమతి ని ఇవ్వటం అభినందనీయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ మానిఫెస్టోలో పెట్టిన విధంగా స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, పెన్షన్ 6000 రూపాయలకు పెంచాలని, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించాలని, అన్ని ప్రభుత్వ శాఖలలో ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసినటువంటి దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు డైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త యాదగిరి లకు ధన్యవాదాలు తెలిపారు.

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి







**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు. ఖమ్మం బాల సదనంకు చెందిన పిల్లలు, ఎస్సి, బీసీ, మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి వారిని అభినందించారు. అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమీటీ, బ్రహ్మకుమారీలు, జూబ్లీ క్లబ్ కమిటీ, రైస్ మిల్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, నూతనంగా ఎంపికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పాలన బాగుండాలని, నూతన సంవత్సరంలో ఖమ్మం నగర వ్యాప్తంగా రోడ్డు పనులు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి కావాలని, అభివృద్ధిలో దూసుకు పోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సర్వతోముఖా భివృద్ధితో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆకాంక్షించారు.

# కరోనా సేవలు చేసిన వారిని సన్మానించిన అచ్చ వినోద్



**వరంగల్,జనవరి01(పిసిడబ్ల్యూ న్యూస్):**కరోనా సమయంలో సేవ కార్యక్రమం, లాక్ డౌన్ సమయంలో ప్రజలంతా కరోనా వైరస్ కు భయపడి ప్రజలంతా ఇంటికే పరిమితమై ఉన్నప్పుడు వరంగల్ తూర్పు కోట నివాసులు కందిమల్ల మహేష్ అర్సం రాంబాబు కరోనా బారిన పడి చనిపోయిన వ్యక్తులకు ధైర్యంగా స్నేహితులు రాని సందర్భంలో ధైర్యంగా ముందుండి నిలబడి దహన సంస్కారాలు చేసిన వ్యక్తులకు గురువారం రోజున ఖిలా వరంగల్ తూర్పు కోటలో ఘనంగా పెరుకకుల జిల్లా అధ్యక్షులు సామాజిక న్యాయవేదిక కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్ శాలువతో సత్కరించారు. ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఈ యొక్క కార్యక్రమానికి అచ్చ విరేష్ బాబు సింగిల్ విండోచైర్మన్ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పెరుకకుల గౌరవ అధ్యక్షులు బోలు గొడ్డు శ్రీనివాస్ అమర్ బిల్లా కిషోర్ ఎసిరెడ్డి రమేష్ బిళ్ళ రాంబాబు గొల్ల సంపత్ బీర వేణు మేడిశెట్టి రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల నివాస స్థలంకోసం రాజీలేని పోరాటం

**మంత్రులిచ్చిన హామిని నిలబెట్టుకోవాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వ మేనిఫెస్టోని అమలు చేయాలి**

**నూతన సంవత్సరంలోనైనా మంత్రుల మనసు మారాలి**

**జర్నలిస్టులకు న్యాయం జరిగేవరకు ఉద్యమం ఆగదు : టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం**






**ఖమ్మం ప్రతినిధి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యంత దురద ృష్టకరమని, ఖమ్మంలోని 325 మంది జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ మేనిఫెస్టోలో పెట్టి, ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రులు ఇచ్చిన హామీ మేరకు నివాస స్థలాలు జర్నలిస్టులకు ఇచ్చి తీరాలని, వాటిని సాధించే వరకు జర్నలిస్టులు వారి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా రాజీలేని పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సరం సందరరేగా గురువారం నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకల్లో కేక్ కటింగ్ చేసి జర్నలిస్టులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి ఉద్వేగబరితంగా మాట్లాడారు. నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత అవసరమని వాటికోసం మరింత ద ృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయడం సహించేదన్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన అనంతరం మంత్రుల పదవికోసం కనీసం మూడు నెలలు కూడా ఆగకుండా పదవులు అనుభవిస్తున్నారని, రెండున్నర దశాబ్దాల కాలంగా జర్నలిస్టులు తమ ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తుంటే పదేపదే హామీలు ఇచ్చిన వీరు ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్న రేపు, మాపు, పది రోజులు, స్వీట్ కబురు అంటూ తాత్సారం చేస్తూ జర్నలిస్టులను వెంట తిప్పుకోవడం దుర్మార్గమన్నారు. ఇళ్ల స్థలాల అంశంలో అధికారులు స్పష్టంగా ఉన్న పాలకులు కావాలనే కాలయాపన చేస్తున్నారని అనుమానాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల స్థలాల కంటే, జర్నలిస్టులు లోకువైపోయారా అని వాపోయారు. తెలంగాణ కోసమే కాదు, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడటానికి కూడా జర్నలిస్టులు ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పట్ల పాలకులను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం, రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, వ్యక్తిగత లాభాల కోసం అంతకంటే కాదని సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవచేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవ్వకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వ ృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానించారు.

**జర్నలిస్ట్ నగేష్ జన్మదిన వేడుకలు** టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్ జన్మదిన వేడుకలను ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా నగేష్ కు జిల్లా అధ్యక్షుడు, కమిటీ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా, సంఘటితంగా ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామక ృష?, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగక ృష?, సంతోష్ , సతీష్ , కొదుమూరి భద్రయ్య, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, మణిదీప్, దిలీప్, తనుష్, వివేక్, నవీన్, అవినాష్, షకీల్, విగ్నేష్, నరేందర్, స్వర? కుమార్, కాశీరాం, అఖిల్, రఫీ, భూక్య విగ్నేష్, అశోక్, సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్‌క్లబ్ ప్రచార కార్యదర్శిగా కూరపాటి



**ఖమ్మం, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యదర్శి ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని గురువారం ప్రకటించారు. గత ఐదు సంవత్సరాలుగా పిసిడబ్ల్యూ న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న కూరపాటి నరేష్ ను ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా పోరాడుతున్న టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) యూనియన్ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో ముందువరుసలో ఉండి యూనియన్ ఐక్యతకోసం పనిచేస్తున్న కూరపాటి నరేష్ ను ఖమ్మం ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కూరపాటి నరేష్ మాట్లాడుతూ.. తనను ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు టీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల తో పాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా యూనియన్ ఎటువంటి పిలుపునిచ్చిన నిష్పక్షపాతంగా పనిచేస్తూ యూనియన్ ఐక్యతకు బలోపేతానికి కృషి చేస్తానని కూరపాటి హామీ ఇచ్చారు. ఖమ్మం టిజెఎఫ్ ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన కూరపాటి నరేష్ ను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులతోపాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.


Vasavi Clubs International
FORMAT NO : 1010
PRESIDENT, SECRETARY, TREASURER ELECTED FOR SUCCEEDING YEAR

## వాసవి క్లబ్ అధ్యక్షుని ఎన్నిక

**గంగాధర జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలోవాసవి క్లబ్ అధ్యక్షునిగా పడకంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా తమ్మిశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా ఇరుకుల్లా నాగార్జున్ నియామకమైనారు.

## నూతన సంవత్సరం సందర్భంగా అంధుల ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేసిన పుటుకం సంతోషి టాగూర్





**గంగాధర జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా అందుల ప్రభుత్వ పాఠశాల రేకుర్తి నిరుపేద విద్యార్థుల కళ్ళలో ఆనందం ఉండాలి మనము జరుపుకునే పండగలలో ఒక మన కుటుంబం ఆనందంగా ఉంటుంది,ఇలాంటి వారికి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉంటుంది,ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు వేడుకలు కానీ పెళ్లి రోజు వేడుకలు జరుపుకోవడం కానీ దాంట్లో మన కుటుంబం ఆనందంగా ఉంటుంది.కానీ చాలా మంది వృద్ధులు, వితంతువులు,అంధులు పిల్లలు, వారి కళ్లలో ఆనందం చూడాలని మనసపూర్తిగా కోరుకుంటున్నాను.

## రాగంపేట గ్రామ పంచాయతీ సభ్యులకు చిరు సన్మానం





**గంగాధర జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండలం ఈ రోజు రాగంపేట్ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి గారికి,వార్డ్ మెంబర్ కుమార్ గారికి,మాజి సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ రాజేశం శ్రీమతి లత రాజేశం ,వార్డ్ మెంబెర్ కుమార్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరాం రెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు స్వామి,గోపాల్ రావుపేట్ వార్డ్ మెంబర్ నేరెళ్ల కవిత రాజు,చొప్పదండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వప్న,జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ స్వరూప,రాగంపేట మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవిత,కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి...

● 2026 క్యాలెండర్ ఆవిష్కరణ...





**తిమ్మాపూర్,జనవరి01(పిసిడబ్ల్యూ న్యూస్):** బెజ్జంకి క్రాస్ రోడ్ వద్ద గురువారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెజ్జంకి ఎక్స్ రోడ్ గ్రామ పంచాయితీ భవనం లో నూతన సర్పంచ్ చిట్టంపల్లి రవళి ఆధ్వర్యంలో ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు పంచుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం క్యాంపు కార్యాలయం తరఫున 2026 సంవత్సరపు క్యాలెండర్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, లక్ష్మీనారాయణ గౌడ్, బెజ్జంకి, గన్నేరువరం, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బైర సంతోష్, పసుల వెంకటి, రాజు, వాల అంజుత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే...

- తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి





**తిమ్మాపూర్,జనవరి01(పీసీడబ్ల్యూ న్యూస్):**ప్రభుత్వ పాఠశాల ల్లోనే విలువలతో కూడిన విద్య నేర్పించబడుతుందని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు. మోదీ గిఫ్ట్ పేరిట కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను గురువారం నల్లగొండ జడ్పి పాఠశాల విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సైకిల్ పంపిణి కార్యక్రమానికి అతిధిగా హాజరైన జగదీశ్వరాచారి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచేలా గ్రామస్తులు చర్యలు తీసుకోవాలని కోరారు. కష్టపడి చదువుకొని 10 లో అత్యధికంగా మార్కులు తెచ్చుకున్నవారికి ఏదో ఒక సహాయం అందిస్తామని నల్లగొండ, మక్తపల్లి సర్పంచ్ లు ప్రకటించారు. మోదీ గిఫ్ట్ పేరిట ఉచితంగా సైకిల్ లను సంజయ్ కు 10/10 జీపిఏ సంపాదించి రిటర్న్ గిఫ్ట్ ఇద్దామని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన నల్లగొండ సర్పంచ్ జింక మారుతి,మక్తపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, బాలయ్యపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ లను శాలువాలతో సన్మానం చేసారు.జిల్లా ఈసి చింతం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మార్క హరి, ఓబీసి అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాజు,మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,వార్డు సభ్యులు నారాయణపురం తిరుపతి, జాడి రాజు, స్థానిక బీజేపీ కార్యకర్తలు గాండ్ల రాము, ప్రదీప్ రెడ్డి, సాయి క్రిష్ణ,జక్కుల ప్రశాంత్,సుగుణాకర్, మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాన్న అభిమానులకు నేను తోడుంటా...!

● వెంకట్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో కుమారుడు రాజీవ్ రెడ్డి...

**కురవి జనవరి 01(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మా నాన్నను అభిమానించే గ్రామ ప్రజలందరికి వారి కష్ట సుఖాల్లో తోడుంటానని దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు గ్రామానికి చెందిన యానాల వెంకట్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం లో కుమారుడు మహబూబాబాద్ ప్రభుత్వ దవాఖాన లో నర్సింగ్ అఫీసర్ గా పని చేస్తున్న రాజీవ్ రెడ్డి తెలిపారు.రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ మా తండ్రి గారు ఎటువంటి పదవులు. సంపాదన అశించకుండా పేదలకు సేవలు చేశాడని.. నేను కూడా అదే తరహాలో పేద ప్రజలకు సేవలు చేస్తానని తెలిపారు.. త్వరలో నాన్న పేరు మీద సేవా కార్యక్రమాలు చేస్తానని పేర్కొన్నారు..గ్రామస్తులు ఎవరైనా ఆనారోగ్యంతో భాద పడితే తనకు సమాచారం అందిస్తే తప్పకుండా సహాయం చేసి అదుకుంటానని తెలిపారు..ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బాదావతు చిన్ని సిరి నాయక్ తో పాటు పలువురు వార్డు సభ్యులు. గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేటి సమాజానికి స్ఫూర్తి మారోజు వీరన్న...

● వీరన్న 64వ జయంతి సమావేశం: రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న ఉద్ఘాటన



**వరంగల్ బ్యూరో,జనవరి01(పిసిడబ్ల్యూ న్యూస్):** నేటి సామాజిక ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో సామాజికత అవశ్యకత తక్షణమే అవసరమని దీనికి నిదర్శనమే మారోజు వీరన్న ప్రతిపాదించిన కుల– వర్గ సిద్ధాంతమే నని ఇందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ జంక్షన్ చింతల్ బ్రిడ్జి వద్దగల ఆవరణలో మారోజు వీరన్న 64వ జయంతి కార్యక్రమం సిపియు ఎస్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి గడ్డం శరత్ నేతృత్వంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా సి పి యు ఎస్ ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న హాజరై మాట్లాడుతూ చైనాలో మావో, రష్యాలో లెనిన్, ఏ విధమైన రాజకీయ పరిష్కారం కావాలని అనుకున్నారో.. ఇండియాలో కూడా విప్లవం విజయవంతం కావడానికి ఈ దేశంలోని బహుజన పితామహులైన మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, గార్ల దృక్పథం అవసరమని భావించిన మారోజు వీరన్న ఈ దేశానికి దిక్సూచిగా నిలిచి సుదీర్ఘమైన కులవర్గ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి (ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ ) ( సిపియుఎస్ఐ ) (బహుజన శ్రామిక విముక్తి, డిబిఎస్వి )సిద్ధాంతాన్ని ప్రజలు, మెజార్టీ బహుజన ప్రజానీకం పునికి పుచ్చుకొని మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు, సామాజిక కార్యకర్త తంపుల మొగిలి, టిఆర్పి నాయకులు ధర్మపురి రామారావు, దామర కొండ కొమురయ్య, రౌతు శ్రీనివాస్, నేతి వెంకన్న, సోమా రామ్మూర్తి, జాకోబ్, పోగుల కన్నయ్య, ఐతం నాగేష్, యాదెల భరత్, గురుమిళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందగిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అంగరంగ వైభోగంగా అయ్యప్ప పడిపూజ





**గంగాధర జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఈరోజు కన్నె స్వామి సన్నిధానం గురుస్వామి సిరిసిల్ల ప్రసాద్ గురుస్వామి బృందం ఆధ్వర్యంలో.. ఆనంద గిరి అయ్యప్ప దేవాలయం ఈ రోజు అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నిర్మాణ ప్రదాత శ్రీరామ్ శ్వేతా మధుకర్ సమక్షంలో సుందర శాస్త కు పంచామృత ఫలభిషేకాలతో అయ్యప్ప పూజ ఘనంగా నిర్వహించారు.. వేద పండితులు హరి శర్మ మరియు +ఖ గురుస్వామి మంత్రోచ్చారణ చేయగ... భక్తులు మరియు స్వాము లు అయ్యప్ప నామ స్మరణ మరియు భజన లతో ఆనందగిరి మారు మ్రోగింది... అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి.. బిక్ష చేసి. అయ్యప్ప కృప కు పాత్రులు అయ్యారు.

# నేడు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కరీంనగర్ రాక

**ఎస్సెస్సీ విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ**






**కరీంనగర్ టౌన్ జనవరి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 02న శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని షాషాహబ్ మొహాళ్ల, ఆమెర్ నగర్ లోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్ లో ఉదయం 11గంటలకు ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ రిలీఫ్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరించేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని, కరీంనగర్ పట్టణంతో పాటు జిల్లాలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

# ఆర్థిక సహాయం అందజేసిన భగత్ నగర్ ఆర్యవైశ్య అబ్బోదేశ సంఘం



**గంగాధర జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు ఆర్థికంగా వెనుకబడిన భగత్ నగర్ వాసి రేగొండ రవికుమార్ పరమపదించినారు అతని దహన సంస్కారాల నిమిత్తము వారి భార్య అయిన పద్మకు 10,000( పదివేల రూపాయలు) భగత్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం తరఫున అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొల్లూరి హరిప్రసాద్, నాగమల్ల శ్రీనివాస్, పైడ రవి, పాల్గొనడం జరిగింది.

# రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్





**మహబూబాబాద్ జిల్లా, జనవరి 01(పి.సి.డబ్ల్యూ న్యూస్):** గురువారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2026 నుండి జనవరి 31, 2026 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు - 2026 నిర్వహించనున్నట్లు దీని యొక్క నేపథ్యం సీక్ సే సురక్ష టెక్నాలజీ సే పరివర్తన అని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.రోడ్డు భద్రత వారోత్స కరపత్రాలను పంచడం బ్యానర్లను ఏర్పాటు చేయడం వాటిని జిల్లా కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా విడుదల చేయడం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని, పాఠశాల కూడళ్ళలో బ్యానర్లను పోస్టర్లను అంటించడం సీట్ బెల్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం దీనికి సంబంధించి పాఠశాల, కాలేజీల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం కరపత్రాలను పంపిణీ చేయడం ఉల్లంఘించిన వారిపై చర్యలపై అవగాహన కల్పించడం 01.01.2026 నుండి 03.01.2026 వరకు జరుగుతుందని అన్నారు.డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, విద్యార్థులచే వ్యాసరచన క్విజ్ పోటీలు వేగ నియంత్రణ మీద తనిఖీలు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, పాదాచారుల భద్రత గురించి అవగాహన కల్పించడం పోలీసు రవాణా మరియు ఆర్ అండ్ బి అధికారులచే 04.01.2026 నుండి10.01. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అధికలోడు మరియు అధిక ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేయడం ఎ న్ న్, ఎన్ సి సి,వాలంటీర్ల ను ర్యాలీలో పాల్గొని టాక్సీ, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రయాణికుల భద్రత గురించి అవగాహన కల్పించడం ముగ్గుల పోటీలు నిర్వహించడం జిల్లాలో ఉన్న గ్రామాల్లో ఉత్తమ రోడ్డు భద్రతను పాటిస్తున్న ఒక గ్రామాన్ని ఎన్నుకోవడం సినిమా హాల్లో ప్రదర్శనలు చేయడం వాహనాల ఫిట్నెస్ మరియు పొల్యూషన్ పత్రాలను తనిఖీలు చేయడం 11.1.2026 నుండి 17. 1. 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులచే పెయింటింగ్ పోటీలను నిర్వహించడం ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రతలను అవగాహన కల్పించడం ప్రతి ఆర్టీవో ఆఫీస్ లో 15 నిమిషాలు ఆడియో మెసేజ్ ద్వారా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం పాఠశాలల్లో వర్క్ షాప్స్ నాటకాల ద్వారా అవగాహన సైకిల్ ర్యాలీలు, ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా పర్యావరణ భద్రతతో రోడ్డు భద్రత నిర్వహించడం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా బ్లాక్ స్పాట్లను సరి చేయడం బస్టాండు ఆటో స్టాండ్లలో కరపత్రాలను పంపిణీ చేయడం పిల్లలచే రోడ్డు భద్రత గురించి ఆటపాటల తో అవగాహన కల్పించడం 18.1.26 నుండి 24.1.26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రజా రవాణా భద్రత గురించి వాటికి సంబంధించిన అప్స్ గురించి ప్రమాదాలకు ప్రతి స్పందించడం రేడియం స్టిక్కర్స్ గురించి అవి లేని భారీ వాహనాల మీద తనిఖీలు ప్రథమ చికిత్స అత్యవసర ప్రమాదాలకు ప్రతిస్పందించడం వైద్యశాఖ, రెడ్ క్రాస్ వారిని భాగస్వాములను చేయడం మీడియా ద్వారా అవగాహన కల్పించడం నివేదికలను మీడియా ద్వారా తెలియపరచడం 25.1. 26 నుండి 30.1. 26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 31.1.26 ఉత్తమ అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ నెలవారి నివేదికలను జరిగిన కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

## ములుగు కలెక్టర్, ఎస్పీని కలసిన బాదం ప్రవీణ్







**ములుగు జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌ను, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్ ఐపీఎస్‌ను గురువారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్, ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బాదం ప్రవీణ్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సహోదరి రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, గౌరవాధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్‌తో పాటు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వీరి కష్టం ఊరికే పోలేదు











**● డిపోలో పనిచేసే వారంతా ఒకే కుటుంబంలా ఉన్నాం డిఎం పద్మావతి ● తొర్రూర్ డిపోలో ఈ పీకే 150 రావడం మామూలు విషయం కాదు డిప్యూటీ ఆర్ ఎం మహేష్ ● బస్సు డిపోలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ఉంటేనే అనుమతించండి డిప్యూటీ ఆర్ఎం వెల్లడి ● జీరో యాక్సిడెంట్ తో పయనిస్తున్న టీజీఎస్ ఆర్టీసీ బస్ డిపో తొర్రూర్ ● వరంగల్ రీజినల్ లో మంచి పేరు సంపాదించుకున్న తొర్రూర్ ఆర్టీసీ బస్ డిపో.**

**తొర్రూరు ప్రతినిధి ,జనవరి 1(పిసీడబ్ల్యూ న్యూస్):** ఒక సంస్థకు మంచి పేరు వచ్చిందంటే అది ఒక్కరితోనే సాధ్యం కాదన్నారు అందరూ ఒకే కుటుంబంలో పనిచేసినప్పుడే ఆ సంస్థకు ఎంతో మంచి పేరు తెస్తుందని వరంగల్ రీజనల్ డిప్యూటీ ఆర్ ఎం మహేష్ వెల్లడించారు.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని టీజీఎస్ఆర్టిసి బస్సు డిపోలో జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథిగా వరంగల్ రీజనల్ డిప్యూటీ ఆర్ ఎం మహేష్ హాజరయ్యారు. డిపోలో అడుగుపెట్టిన డిప్యూటీ ఆర్ ఎం కు డి ఎం పద్మావతి, ఎస్టి ఐ రజిత, ఎం.ఎఫ్ విజయ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. భద్రత మాసోత్సవాల సందర్భంగా డిఎం పద్మావతి ప్రసంగిస్తూ డిపోలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ క ృషి ఫలితమే ఈ పీకే రావడం జరిగిందని అందరూ ఒకే కుటుంబంలో ఉండటం వలన ఎలాంటి అర్హతలైన సాధించవచ్చుని డి ఎం పద్మావతి పేర్కొన్నారు. 2025 జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రమాదాలు జరగలేదని జీరో యాక్సిడెంట్ బస్సు డిపో గా పేరు తెచ్చుకున్నదని దీనంతటికీ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి క ృషి ఫలితమే ఇంతటి మంచి పేరు రావటానికి కారణమైంది అన్నారు. ఇందుకు ప్రధాన కారణం డిపోలో విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్లు, డ్రైవర్ ,కండక్టర్లు, మెకానికులకు ప్రతి సోమవారం దిశా నిర్దేశం అలాగే మేలుకువలు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి సోమవారం తెలపడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అది కాకుండా ప్రతి ఒక్కరు కూడా తూచా తప్పకుండా పాటిస్తున్నారని చాలా ఆనందం వ్యక్తం చేశారు. 2026వ సంవత్సరం కూడా డిపోలో ప్రమాదరహిత సంవత్సరంగా మంచి పేరు తెచ్చుకొని మరెన్నో బహుమతులు సాధించాల్సి ఉందని ఆమె అన్నారు.అనంతరం డిప్యూటీ ఆర్ ఎం మహేష్ మాట్లాడుతూ తొరూర్ ఆర్టీసీ బస్ డిపో లో 150 ఈ పీకేవెనక డిఎం పద్మావతి క ృషి అలాగే సిబ్బంది క ృషి ఉన్నదని వారి క ృషి పట్టుదలతో సాధించుకున్నారని ఇంతటి మంచి పేరు సాధించుకున్న డిపోకు మరెన్నో విధాలుగా మేలు కలగాలని కోరుతున్నాను అని అన్నారు. బస్సులను నడిపేటప్పుడు ఎంతోమంది మధ్యలో నుండి రహదారిలో ఒడిజడుగులు చూసుకుంటూ ముందుకు సాగిపోయే డ్రైవర్ అతని కుటుంబమే కాకుండా అతని వెనకాల 60 మంది కుటుంబాలు వారి క్షేమాలను చూసుకుంటూ బస్సులు నడుపుతూ గమ్యస్థానం చేర్చడమే లక్ష్యంగా ప్రయాణం చేస్తూ ఉంటారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకునే డ్రైవర్ కండక్టర్లు వారు విధులకు హాజరయ్యే సమయంలో వారి తలకు మాత్రం హెల్మెట్ లేకుండా డిపోలకు రానివ్వకూడదని డిఎంకు సూచనలు అందించారు. డిప్యూటీ ఆర్ ఎం మహేష్ ప్రసంగించినంత సేపు ప్రతి ఒక్కరు చప్పట్లతో ప్రసంగాన్ని ఎంతో శ్రద్ధగా ఆలకించారు. డ్రైవర్ కండక్టర్లే కాకుండా డిపోలో విధులు నిర్వహించి వారికి కూడా కొన్ని మెలకువలను తెలియపరిచారు. బస్సు నడిపే డ్రైవర్లు ఖమ్మం వెళ్లి రావాలంటే ఎన్నో గుంతలు ఉన్నాయని వాటన్నిటిని అధిగమిస్తూ వారు తీసుకువచ్చిన ఈ పీకే 150 మరే డిపోలో కూడా రాలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ సూపర్వైజర్లు డ్రైవర్లు కండక్టర్లు మెకానికులు పాల్గొన్నారు.

## ఘనంగా భీమకోరేగావ్ శౌర్య దివస్ వేడుకలు

**- పెద్దపల్లి జిల్లా సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి కొరారి శ్రీనివాస్**



**పెద్దపల్లి జిల్లా. జనవరి 01 :(పిసిడబ్ల్యూ న్యూస్):**సమతా సైనిక్ దళ్,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య దివస్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. సెక్రెటెట్ ఏరియా అంబేద్కర్ స్ఫూర్తి భవన్ నుంచి ట్యాంక్ బండ్ డా.బీఆర్ అంబేద్కర్, భీమా కోరేగావ్ శౌర్య స్తూపం వద్దకు కావత్ ర్యాలీ గా వెళ్ళి దివస్ వేడుకలు చేసుకోవడం జరిగింది. ఈ కావత్ ర్యాలీలో పెద్దపల్లి జిల్లా సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి కొరారి శ్రీనివాస్, వారితో పలువురు నాయకులు పాల్గొని స్థూపానికి పూలు వేసి ఒక్కరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కొరారి శ్రీనివాస్ మాట్లాడుతూ 1818 జనవరి 1 న భీమా కోరేగావ్ గ్రామంలో అంటరాని తనానికి వ్యతిరేకంగా,తమ అస్తిత్వశీ కోసం పేష్వ రాజుల 28 వేల సైన్యంతో కేవలం 500 మంది మహార్ బెటాలియన్ పోరాడి విజయ సాధించిన దివస్ ను భీమా కోరేగావ్ శౌర్య దివస్ గా జరుపుకోవటం మరియు ఈ కవాత్ లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. వారు అందరం భీమకొరెగావ్ అమరవీరుల స్ఫూర్తితో డా.అంబేద్కర్ ఆలోచన ఆశయాలతో నడిచి అణగారిన నిరుపేద వర్గాలకు అండగా వుంటు ప్రతి గడప గడపకు బాబాసాహెబ్ ఐడియాలజీని పంచుతూ రాజ్యాంగంలో వున్న హక్కులను తెలుసుకొని బావి తరాలకు బాటలు వేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రతి ఒక్కరూ సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి, చైర్మన్ విజయ్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన నారపోగు వెంకట్





**తల్లాడ, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్ పలువురు ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబులను హైదరాబాదులోని సెక్రటేరియట్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఆయన బొకే, పుష్పగుచ్ఛం అందించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరమును పురస్కరించుకొని ఈ సందర్భంగా వారితో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అభిరామ్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ విలాసాగరం అభిరామ్, చార్టర్ అకౌంటెంట్ విలాసాగరం నంద కిషోర్, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యువజన విభాగం నాయకులు ఇస్నపల్లి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు రావూరి దేవ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్ జనవరి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ కొత్త సంవత్సరం సుఖసంతోషాలు, అభివృద్ధి ఫలాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో కరీంనగర్ జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల పెంపు, పట్టణాభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రితో సుడా చైర్మన్ చర్చించారు. ముఖ్యంగా కరీంనగర్ పట్టణ అభివృద్ధికి అవసరమైన పనులు, భవిష్యత్ ప్రణాళికలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సుడా పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పట్టణాల అభివృద్ధి దిశగా కృషి చేస్తామని సుడా చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు.

# అజ్మీర్ దర్గా ప్రసాదాన్ని రాష్ట్ర మంత్రులకు అందజేసిన కాంగ్రెస్ నేత షాహిద్ ఆఫ్రిది





**కరీంనగర్ టౌన్ జనవరి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు అయ్యు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని రాబోయే మున్సిపోల్స్ లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ కాంగ్రెస్ హుస్సేనిపుర డివిజన్ అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ రహ్మతుల్లా అలైహి 814ఉర్సు ను పురస్కరించుకుని షాహిద్ ఆఫ్రిది అజ్మీర్ దర్గా వెళ్లి చాదర్ సమర్పించారు. హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబును, పొన్నం ప్రభాకర్లను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దర్గా ప్రసాదాన్ని మంత్రులకు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, సుడా చైర్మన్, ఎమ్మెల్యేలు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మరింత అభివృద్ధి చెంది ప్రజల మన్ననలు పొంది మున్సిపల్ ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో భారీ ఆదిక్యం దిశగా మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలని దర్గాలో ప్రార్థన నిర్వహించినట్లు తెలిపారు.

# కరీంనగర్‌లో సిపిఎస్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కరీంనగర్ టౌన్ జనవరి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ శాఖ క్వాలిటీ కంట్రోల్ డివిజన్7, ఎల్ఎండీ కాలనీ కార్యాలయంలో సిపిఎస్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం షేక్ నిసార్ అహ్మద్ సమర్థ నాయకత్వంలో, T.S.C.P.S.E.U జిల్లా అధ్యక్షులు, కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఒపిఎస్)ను పునరుద్ధరించాలనే మహత్తర లక్ష్యంతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు కలుగుతున్న నష్టాలను వివరించారు. అలాగే ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు ఒపిఎస్ ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సిపిఎస్ రద్దు ఓపిఎస్ పునరుద్ధరణే ఉద్యోగుల హక్కు అని స్పష్టం చేస్తూ, ప్రభుత్వంపై నిరంతర పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పింది.

# గ్రామ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ఊడుగుల వెంకన్న



**మహబూబాబాద్, ప్రతినిధి జనవరి 1 (పిసిడబ్ల్యూ ప్రతినిధి):** గ్రామాభివృద్ధి దిశగా అంకితభావంతో పనిచేస్తున్న గ్రామ సిబ్బందికి చిలుకోయలపాడు గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రామ సిబ్బందికి మిఠాయిలు పంచుతూ వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిపాలన సజావుగా సాగేందుకు గ్రామ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాసేవలో వారి నిబద్ధత వల్లే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతోందని ప్రశంసించారు. కొత్త సంవత్సరం గ్రామానికి మరింత పురోగతి, శాంతి, సుఖసంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, రాబోయే రోజుల్లో గ్రామ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అదే ఉత్సాహంతో పనిచేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యాకుబ్ పాషా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే అండగా ఉంటుంది

- టీయూడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నిక
- ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో అట్టహాసంగా న్యూ ఇయర్ వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ (టీజేఎఫ్) మహాసభ గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా, ఎంతటి కష్టం వచ్చినా తమ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు ఇతర సమస్యల పరిష్కారంలో పాలక పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, జర్నలిస్టుల హక్కుల సాధనకోసం చేసే ఉద్యమాలలో తమ యూనియన్ ముందుంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు దేవాలయం లాంటిదని, దానిని ఎప్పుడు పరిశుభ్రంగా, పరిశుద్ధంగా ఉంచుకోవలసిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. ప్రెస్ క్లబ్ కమిటీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రెస్ క్లబ్ సుందరంగా రూపుదిద్దుకుందని, జర్నలిస్టుల అనేక సంక్షేమ, అభివృద్ధి, పోరాట కార్యక్రమాలకు ఖమ్మం ప్రెస్ క్లబ్ వేదికయ్యిందని, ఇదే సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి లను తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, పొన్నెబోయిన పానకాలరావు, దండాల ప్రభాకర్ రెడ్డి, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్. వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా మూల జీవన్ రెడ్డి, వుల్లోజు రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శులుగా నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, పులి శ్రీను, ఈసీ మెంబర్లుగా ఎ. మురళి, లక్ష్మణ్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్, అప్పారావు, విశ్వసేన రవీందర్, రోసి రెడ్డి, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ తోపాటు మొత్తం 21 మందితో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, మహిళ ప్రతినిధి వంగూరి ఈశ్వరి, గోవింద్, నాయకులు పెంటి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, నాగరాజు, ఐలయ్య, ప్రసాద్, ఆదినారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సరం సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

- సాయి బాబా ఆలయములో అన్నదానం జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు





**కల్లూరు,జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ నందు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు నిరుపేదలకు గురువారం చీరలు పంపిణీ చేశారు. నూతన సంవత్సరంలో మొదటి గురువారం సందర్భంగా కల్లూరు పట్టణంలోని సాయిబాబా ఆలయం నందు గుండ్ల పుల్లారావు, సుజాత దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించినారు. అనంతరం శాంతినగర్ లో ప్రేమ పూర్వక ఆహ్వానం మేరకు పలు చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కనకపూడి జయరాజు, కొత్తపల్లి వీరేంద్ర , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సండ్రను సన్మానించిన తల్లాడ బిఆర్ఎస్ నాయకులు



**తల్లాడ, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నూతన సంవత్సరం సందర్భంగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకటవీరయ్య ను తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో అన్నారుగూడెం, బాలపేట, నరసింహారావు పేట గ్రామాల బిఆర్ఎస్ నాయకులు గురువారం ఖమ్మం ఆయన నివాసగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేశారు. అనంతరం శాలవాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో రాజకీయంగా ఉన్నత స్థితులో ఉండి, మాకు రాజకీయ దిశా నిర్దేశం చేయాలని మీ నాయకత్వంలో మేము ఎన్ని ఆటంకాలు వచ్చిన నిలబడి మీతోనే మా ప్రయాణం కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, గోపాలపేట ఉప సర్పంచ్ శనక్కాయల సత్యనారాయణ, బాలపేట మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోసూరి వెంకట నరసింహారావు, బిఆర్ఎస్ యువజన విభాగ నాయకులు చిట్టెం నరసింహారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌గా వీరభద్ర నాయక్ బాధ్యతలు స్వీకరణ



**పెనుబల్లి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నూతన సంవత్సరం రోజున పెనుబల్లి మండల నూతన తహసిల్దార్ గా వీరభద్ర నాయక్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతవరకు విధులు నిర్వహించిన తహసిల్దార్ సస్పెండ్ అవడంతో వారి స్థానంలో ఖమ్మం కలెక్టరేట్లో డిప్యూటీ తహసిల్దారుగా పనిచేసిన గుగులోతు వీరభద్ర నాయక్ పెనుబల్లి మండల తహసిల్దార్ గా బాధ్యతలను చేపట్టారు. మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. **పెనుబల్లి డిటి బదిలీ** పెనుబల్లి మండలం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ఉపేంద్రను ఖమ్మం కలెక్టరేట్ కు బదిలీ చేస్తూ ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ కార్యాలయంలో భూభారతి ఆపరేటర్ శీలం లక్ష్మారెడ్డి, సి సి ఎల్ ఎ పనిచేస్తున్న రమేష్ లు బదిలీ అయ్యారు.

# పూర్ణాష్కరాలు @ ఆఫ్ 116

**- 1000 పౌర్ణములు చూసిన వృద్ధురాలు ఇక లేదు**





**తొర్రూరు ప్రతినిధి,జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎన్ని జన్మల పుణ్యఫలము 116 సంవత్సరాలు బతకడం అంటే మామూలు విషయం కాదు. పూర్ణాష్కరాలు అంటే 1000 పౌర్ణంలో చూసిన వ్యక్తి అని అర్థం. మామూలుగా జీవితకాలం గతంలో 120 సంవత్సరాలు అని అనేవారు. ఈ రోజుల్లో 60 సంవత్సరాలు బ్రతకటమే చాలా కష్టం అనుకునే వారు ఉన్నారు కానీ ఈ వృద్ధురాలు 116 సంవత్సరాలు జీవించి ఉన్నదంటే ఎంతటి పుణ్యం చేసుకుందో అని అంటున్నారు గ్రామస్తులు. మహబూబాబాద్ జిల్లా తోరూర్ మండలంలోని కానాపురం గ్రామపంచాయతీలో బచ్చలి( గుర్తురు) ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించారు. మృతురాలు ఎల్లమ్మ పార్థీవదేహానికి గుర్తురు గ్రామ సర్పంచ్ విసంపల్లి కవితా బాలకృష్ణ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వారితో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుర్ర ఎల్లయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు ఏర్పుల బిక్షపతి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల సాగర్ పాల్గొన్నారు మరియు ఖానాపూర్ గ్రామస్తులు వీరి వెంట ఉన్నారు. 116 సంవత్సరాలు జీవించి ఉండటం అంటే మామూలు విషయం కాదని గుర్తురు గ్రామ మాజీ సర్పంచ్ విసంపల్లి బాలకృష్ణ అన్నారు. మృతురాలికి 5 కుమారులు, 1 కుమార్తె ఉన్నారు.

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు



గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్‌ఈ పంచాయితీకి బిఆర్‌ఎస్ సిద్ధం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్ధం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్ధతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్‌ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్‌ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పఎ÷-లాన్‌చేసిందన్నది బిఆర్‌ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్‌ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్‌ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్‌ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్‌ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

## చలి గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు

### పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు



ఏపీ, తెలుగు రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కొస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

## కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల



### స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి

కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్య అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

## మనీలాండరింగ్ కేసులో ఇడి దాడులు



### అండర్ అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ ఇంట్లో సోదాలు

### భారీగా లెక్క చూపని బంగారం, వజ్రాలు, నగదు పట్టివేత

**న్యూఢిల్లీ,జనవరి1:** మనీలాండరింగ్ కేసుకు సంబంధించి స్వర్వప్రియ విహార్ ప్రాంతంలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు,35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్ కుమార్, ఇందర్జీత్ సింగ్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇందర్జీత్ ప్రైవేట్గ్ ÷నాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్ సింగ్ జంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భం గా డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులు కౌంటింగ్ మిషన్ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్ యాదవ్,అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15 కి పైగా ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం



### 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్

**జయపుర,జనవరి1:** రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ఎ÷-లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లకు చోటు






## టీ 20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

## పేస్, స్పిన్ ఆల్‌రౌండర్లతో ఆసీస్ జట్టు

## జనవరి 31 వరకు మార్పులకు అవకాశం

భారత్ – శ్రీలంక వేదికగా జరగనున్న టీ 20 వరల్డ్ కప్ ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. ఉపఖండ పరిస్థితులను ద ృష్టిలో పెట్టుకుని, స్పిన్ బౌలింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తూ సెలెక్టర్లు జట్టును రూపొందించారు. నెమ్మదైన పిచ్‌లు, టర్న్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో రాణించేలా సమతూకంతో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మిచెల్ స్టార్క్‌కు ప్రత్యామ్నాయాన్ని తీసుకోకపోవడం ఈసారి ఆస్ట్రేలియా వ్యూహంలో పెద్ద మార్పుగా భావిస్తున్నారు. మరోవైపు ఇటీవలే టీ20ల్లోకి అడుగుపెట్టిన కూపర్ కానొలీకి జట్టులో చోటు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఇది స్పిన్‌కు తగిన ఆల్‌రౌండ్ ఎంపికలపై ఆస్ట్రేలియా ద ృష్టి పెట్టిందని సూచిస్తోంది.గాయాల నుంచి కోలుకున్న ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్లకు సెలెక్టర్లు అవకాశం ఇచ్చారు. కమ్మిన్స్ ఈ నెలాఖరులో స్కాన్ చేయించుకోనుండగా, దాని ఫలితాల ఆధారంగా అతడి పూర్తి ఫిట్‌నెస్‌పై స్పష్టత రానుంది. హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఇద్దరూ హ్యామ్‌స్ట్రింగ్ గాయాల నుంచి రికవరీ అవుతున్నారు.జట్టు ఎంపిక వెనుక ఉన్న ఆలోచనను సెలక్షన్ కమిటీ చైర్మన్ జార్జ్ బెయిలీ వివరించారు. "ఇటీవల టీ20 ఫార్మాట్‌లో జట్టుకు మంచి విజయ పరంపర ఉంది. శ్రీలంక, భారత్‌లో ఉండే విభిన్న పరిస్థితులకు తగిన సమతూకంతో జట్టును ఎంపిక చేశాం. కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఫిట్‌నెస్ పరంగా మంచి దిశలో ఉన్నారు. వరల్డ్‌కప్‌కు వారు అందుబాటులో ఉంటారనే నమ్మకం మాకు ఉంది" అని బెయిలీ తెలిపారు. ఇది ప్రాథమిక స్క్వాడ్ మాత్రమేనని, అవసరమైతే జనవరి 31 వరకు మార్పులకు అవకాశం ఉందని కూడా స్పష్టం చేశారు. వరల్డ్ కప్‌కు ముందు పాకిస్తాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు జట్టును తర్వాత ప్రకటించనున్నట్లు తెలిపారు.ఆస్ట్రేలియా ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వేతో, ఫిబ్రవరి 16న కాండీలో శ్రీలంకతో, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరుగుతాయి. సూపర్ ఎయిట్‌కు అర్హత సాధిస్తే భారత్‌కు ప్రయాణించాల్సి ఉంటుంది.ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్ జట్టు మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానొలీ, ప్యాట్ కమిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్ వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, అడమ్ జాంపా.

# సిడ్నీ టెస్టులో గెలిస్తేనే స్టోక్స్-మెక్‌కల్లమ్‌పై నమ్మకం వచ్చేది

**• యాషెస్ సిరీస్ ఆఖరి టెస్టు ముందు మైకెల్ వాన్ వ్యాఖ్యలు**

ఇంగ్లండ్ క్రికెట్ భవిష్యత్తును నిరయించే మ్యాచ్‌గా సిడ్నీ టెస్టు మారవచ్చని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ హెచ్చరించాడు. బాక్సింగ్ డే టెస్టులో వచ్చిన విజయంతో ఇంగ్లండ్ జట్టుకు ఆత్మవిశ్వాసం పెరిగినా, అది పూర్తిస్థాయి టెస్ట్ విజయం కాదని, సిడ్నీలో జరిగే ఆఖరి యాషెస్ టెస్ట్ అసలు పరీక్షగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు.సిరీస్ ఆరంభంలోని తొలి మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ దారుణంగా విఫలమై యాషెస్ కోల్పోయింది. అయితే ఎంసీజీలో బౌలర్లకు అనుకూలంగా మారిన పిచ్‌పై ఇంగ్లండ్ రాణించింది. ఆ మ్యాచ్‌లో మొత్తం 36 వికెట్లు పడగా, అన్నీ ఫాస్ట్ బౌలర్లకే దక్కాయి. రెండు రోజుల్లోనే మ్యాచ్ ముగియడంతో అది నిజమైన టెస్ట్ క్రికెట్ కంటే లాటరీలా అనిపించిందని వాన్ వ్యాఖ్యానించాడు.సిడ్నీ టెస్టు ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించిన వాన్, మెల్‌బోర్న్ విజయం మంచి మోరల్ బూస్ట్ ఇచ్చినా, అది ఇంగ్లండ్ జట్టు నిజమైన పురోగతిని చూపించలేదన్నారు. "ఇది రెండు రోజుల మ్యాచ్ కాకూడదు. ఇక్కడ గట్టి పోరాటం చేసి గెలిస్తేనే స్టోక్స్%--%మెక్కల్లమ్ కాంబినేషన్ నిజంగా ముందుకు వెళ్తుందనడానికి ఆధారంగా ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశాడు.ఎంసీజీలో వచ్చిన విజయం 2011 తర్వాత ఆస్ట్రేలియాలో ఇంగ్లండ్ సాధించిన తొలి టెస్ట్ విజయం కావడం గమనార్హం. ఈ గెలుపుతో 5,000 రోజులకు పైగా సాగిన నిరీక్షణకు ఇంగ్లండ్ ముగింపు పలికింది. బ్రెండన్ మెక్కల్లమ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంగ్లండ్ 45 టెస్టులు ఆడి, 25 గెలిచి 17 ఓడింది.అయితే సిడ్నీలో భారీ ఓటమి ఎదురైతే జట్టు నాయకత్వంపై నిజాయితీగల చర్చలు తప్పవని వాన్ హెచ్చరించాడు. "స్టోక్స్, బాజ్ (మెక్కల్లమ్) కొనసాగుతారని నాకు అనుమానం లేదు. కానీ సిడ్నీలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోతే, లోతైన ఆత్మపరిశీలన అవసరం. కొన్ని తప్పులు జరిగాయని అంగీకరించకపోతే ముందుకు వెళ్లడం కష్టం" అని అన్నాడు. అతి వేగంగా మార్పులు చేయడం సరైన మార్గం కాదని, కానీ తప్పులను ఒప్పుకుని పరిపక్వతతో ముందుకు సాగాలని వాన్ సూచించాడు. జట్టు మాటల్లో, ఆటలో మరింత మెచ్యూరిటీ అవసరమని, అలా చేస్తేనే స్టోక్స్%--%మెక్కల్లమ్ కాంబినేషన్ బలంగా కొనసాగుతుందని అభిప్రాయపడ్డాడు.




# ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందో..!

**• 2027 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ కష్టమే • టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్**

ప్రపంచకప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు వన్డే ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఈ పరిస్థితి తలెత్తుతుందని అన్నాడు. ఓ హిందీ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు."విరాట్, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడడం చాలా చర్చకు దారితీసింది. అయితే టీ20 లీగ్‌ల విస్తరణ, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వాటికంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్‌కు ఉన్న విలువ క్రమంగా తగ్గిపోతోంది. 2027 ప్రపంచకప్ తర్వాత వన్డేల భవిష్యత్తుపై నాకు నమ్మకం లేదు. వన్డే ఫార్మాట్ గురించి నేను కాస్త ఆందోళన చెందుతున్నాను. వాస్తవానికి నేను విజయ్ హజారే ట్రోఫీని ఫాలో అవుతున్నాను. కానీ నేను సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని ఫాలో అయినంతగా విజయ్ హజారే ట్రోఫీని అనుసరించడం కాస్త కష్టంగా ఉంది. అలాగే ప్రేక్షకులు ఏ ఫార్మాట్‌లో క్రికెట్ ను చూడాలనుకుంటున్నారో మనం తెలుసుకోవాలి. టెస్ట్ క్రికెట్‌కు ఇంకా స్పేస్ ఉందని నేను భావిస్తున్నాను. కానీ వన్డే క్రికెట్‌కు మాత్రం స్థానం లేదని నేను గట్టిగా నమ్ముతున్నాను." అని అశ్విన్ తెలిపాడు.కోహ్లీ, రోహిత్ (ఇద్దరూ కలిపి 86 వన్డే సెంచరీలు) రిటైర్ అయిన తర్వాత వన్డే ఫార్మాట్ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశాడు అశ్విన్. కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నారని, దాంతో క్రీడాభిమానులు విజయ్ హజారే ట్రోఫీని చూడటం ప్రారంభించారని అన్నాడు. ఏదైనా క్రీడ ఎల్లప్పుడూ వ్యక్తుల కంటే గొప్పదని మనకు తెలుసని, కానీ కొన్నిసార్లు ఈ ఆటగాళ్లు (రోహిత్–కోహ్లీ) ఆటను ఆసక్తిగా మార్చడానికి తిరిగి రావాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు. "విజయ్ హజారే ట్రోఫీ వాస్తవానికి ఒక దేశీయ పోటీ. దీనిని ఎక్కువ మంది ఫాలో అవ్వరు (చూడరు). కానీ విరాట్, రోహిత్ ఆడుతున్నందున ఈ ట్రోఫీని చూస్తున్నారు. వారు వన్డే ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పేస్తే పరిస్థితి ఏంటి. 50 ఓవర్ల క్రికెట్ ఒక అద్భుతమైన ఫార్మాట్. ఇన్నింగ్స్‌ను ఎలా చక్కదిద్దాలో తెలిసిన మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాడిని ఈ ఫార్మాట్ స ృష్టించింది. వన్డే ఫార్మాటే ఎంఎస్ ధోని లాంటి ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. ధోనీ చివరిలో చెలరేగిపోవడానికి ముందు 10–15 ఓవర్ల పాటు సింగిల్స్ తీసేవాడు. ఇప్పుడు ధోని లాంటి ఆటగాళ్లు లేరు. అలా ఆడాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే మీరు రెండు కొత్త బంతులతో ఆడుతున్నారు. సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లతో ఆడుతున్నారు." అని అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. అలాగే ఐసీసీ తన క్యాలెండర్‌ను పునర్ పరిశీలించాలని అశ్విన్ కోరాడు. వన్డే ఫార్మాట్ నిరుపయోగంగా మారిందన్నాడు. ప్రతి ఏటా ఆదాయం కోసం ఒక ఐసీసీ టోర్నమెంట్ జరుగుతోందని అన్నాడు. కానీ ఫిఫా ఎలా చేస్తుందో చూడండని పేర్కొన్నాడు. "ఫుట్‌బాల్ లీగ్‌లు (ఈపీఎల్, లా లిగా, సీరీ ఏ, బుండెస్లిగా) జరుగుతున్నాయి. వారు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ప్రపంచకప్‌ను నిర్వహిస్తారు. ప్రపంచకప్ ఒక ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కాబట్టి దానికి విలువ ఉంది. అయితే క్రికెట్‌లో మరీ ఎక్కువ ద్వైపాక్షిక సిరీస్‌లు, ఎక్కువ ప్రపంచ కప్‌లు నిర్వహించడం కొంచెం అతిగా అనిపిస్తుంది. రాబోయే టీ20 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా వర్సెస్ యూఎస్ఏ, టీమ్ ఇండియా వర్సెస్ నమీబియా వంటి మ్యాచ్‌లు ఒక రకంగా క్రికెట్‌కు ప్రేక్షకులను దూరం చేస్తాయి. నిజంగా వన్డే క్రికెట్‌కు ప్రాముఖ్యం తీసుకురావాలనుకుంటే టీ20 ఎక్కువగా ఆడి ప్రతి నాలుగేళ్లకు ఒకసారి వన్డే ప్రపంచకప్ పెట్టండి." అని అశ్విన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు.



# విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తాచాటాలని చూస్తోన్న గిల్



టీమిండియా టెస్టు, వన్డే సారథి శుబ్‌మన్ గిల్ ఫాంలోకి వచ్చే టైం వచ్చేసిందా. సౌతాఫ్రికాతో ఇటీవల జరిగిన సిరీస్ లలో గిల్‌కు ఆశించిన స్థాయిలో ఆడలేదు. తమ మార్క్ బ్యాటింగ్ ఎక్కడా కూడా కనబడలేదు. అనంతరం గాయాల భారిన పడి రెండో టెస్టుతో పాటు వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ తర్వాత కోలుకుని టీ20 సిరీస్‌కు వచ్చినా అతని బ్యాట్ నుంచి ఆశించిన స్కోర్ రాలేదు. దీంతో అతడ్ని పక్కనబెట్టారు. అయితే ఇప్పుడు మళ్లీ గిల్ ఫాంలోకి వచ్చే అవకాశం వచ్చింది. విజయ్ హజారే ట్రోఫీ తనకు వరంలా మారబోతుంది. విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తా చాటి తిరిగి ఫామ్‌లోకి రావాలని గిల్ భావిస్తున్నాడు. ఫాం కోల్పోయి అవకాశం కోసం ఎదురుచూస్తున్న స్టార్ ప్లేయర్లంతా విజయ్ హజారే ట్రోఫీలో రాణించి తిరిగి మైదానంలో అడుగుపెట్టాలని తహతహలాడుతున్నారు. ఇందులో భాగంగా రిషభ్ పంత్ ఢిల్లీ టీంకు సారథిగా ఉన్నాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి ఆంధ్ర జట్టు కెప్టెన్‌గా ఉండగా.. రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్ర, సరారేజ్ ఖాన్ ముంబై, దేవదత్ పడిక్కల్ కరాటక తరఫున ఇప్పటికే తమ మార్క్ ప్రదర్శన ఇచ్చేస్తున్నారు. ఇక భారత బ్యాటింగ్ దిగ్గజాలు విరాట్ కోహ్లి ఢిల్లీ టీంకు, రోహిత్ శర్మ ముంబై తరఫున ఈ టోర్నీలో రెండేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నారు. అభిషేక్ శర్మ సైతం పంజాబ్ తరఫున బరిలోకి దిగాడు. మరోవైపు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. జనవరి 6,8వ తేదీల్లో గుజరాత్, సర్వీసెస్ జట్లతో జరిగే మ్యాచ్‌లలో సౌరాష్ట్రకు జడ్డూ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇక కరాటక తరఫున వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 3, 6 తేదీల్లో త్రిపుర, రాజస్తాన్ జట్లతో ఆడబోతున్నాడు.న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ లో కోహ్లి, రోహిత్, గిల్,జడేజా, కేఎల్ రాహుల్ బరిలో దిగనున్నారు. స్వదేశంలో కివీస్‌తో టీమిండియా మూడు వన్డే, ఐదు టీ20లు ఆడనుంది. జనవరి 11న గుజరాత్ లోని వడోదరా స్టేడియంలో తొలి వన్డే జరగబోతుంది.

# రిటైర్మెంట్ ప్రకటించే యోచనలో ఉస్మాన్ ఖవాజా

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో తనదైన ముద్ర వేసిన సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగాలని యోచిస్తున్నారు. 2026 నాటికి ఆయన ఆట నుంచి విరామం తీసుకునే మొదటి ఆటగాడిగా నిలిచే అవకాశం ఉందని క్రీడా వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. వయసు రీత్యా, భవిష్యత్తు ప్రణాళికల ద ృష్ట్యా ఆయన ఈ నిరయం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్‌లో అత్యంత నమ్మకమైన ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్న ఉస్మాన్ ఖవాజా కెరీర్ ముగింపు దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం 37 ఏళ్ల వయసున్న ఖవాజా, రాబోయే ఏడాది లేదా రెండేళ్లలో తన అంతర్జాతీయ కెరీర్‌కు స్వస్తి పలకాలని భావిస్తున్నారు. ముఖ్యంగా 2026లో ఆయన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఖవాజా రిటైర్మెంట్ వెనుక ప్రధానంగా పెరుగుతున్న వయస్సు, ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయి. గత కొన్ని ఏళ్లుగా ఆయన ఆస్ట్రేలియా తరపున టెస్టుల్లో అద్భుతమైన ప్రదర్శన ఇస్తున్నప్పటికీ, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఆయన తప్పుకోవాలని చూస్తున్నారు. 2025–26లో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ తర్వాత ఆయన ఆటకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.పాకిస్థాన్‌లో జన్మించి, ఆస్ట్రేలియా జాతీయ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన ఖవాజా ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. టెస్టుల్లో 5000కు పైగా పరుగులు చేసిన ఆయన, క్లిష్ట పరిస్థితుల్లో జట్టును ఆదుకోవడంలో సిద్ధహస్తుడు. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్‌కు ఆయనే ప్రధాన బలంగా నిలిచారు.ఖవాజా ఒకవేళ 2026 ప్రారంభంలోనే రిటైర్ అయితే, ఆస్ట్రేలియా మేనేజ్‌మెంట్ కొత్త ఓపెనర్ కోసం అన్వేషణ ప్రారంభించాల్సి ఉంటుంది. ఇప్పటికే స్టీవ్ స్మిత్‌ను ఓపెనర్‌గా ప్రయోగించిన ఆసీస్, భవిష్యత్తు కోసం శామ్ కొంస్టాస్ వంటి యువ ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది. ఖవాజా తన రిటైర్మెంట్‌పై అధికారికంగా ఇంకా ఎటువంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్, శారీరక శ్రమను ద ృష్టిలో ఉంచుకుని ఆయన 2026లో వీడ్కోలు పలకడం దాదాపు ఖాయమని తెలుస్తోంది.

